

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు వార్త


# నేటి నుండి ఇంటర్ పబ్లిక్ పరీక్షలు

-జిల్లావ్యాప్తంగా 95 కేంద్రాల ఏర్పాటు
-పాల్గొననున్న 55,909మంది విద్యార్థులు
-సమస్యల పరిష్కారానికి కంట్రోల్ రూం ఏర్పాటు
-ఒక్క నిమిషం ఆలస్యమైనా కేంద్రాలోనికి అనుమతించం
-సమస్యాత్మక కేంద్రాల్లో ప్రతేక నిఘా,144 సెక్షన్ అమలు
-ఇంటర్ బోర్డు ప్రాంతీయపర్యవేక్షణ అధికారి టి.వరప్రసాద్



**నెల్లూరు,మార్చి14 ప్రభాతవార్త-విద్య** నేటినుండి ఉమ్మడి నెల్లూరు జిల్లా వ్యాప్తంగా ఇంటర్ పరీక్షలు జరుగనున్నాయని, ఇందుకోసం ఇప్పటికే ఏర్పాట్లను పూర్తి చేయటం జరిగిందని ఇంటర్‌బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణ అధికారి టి.వరప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక ఆర్ఐఓ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు పరీక్షల నిర్వహణ కోసం జిల్లావ్యాప్తంగా 95కేంద్రాలను ఏర్పాటుచేశామన్నారు. ఉదయం 9గంటలనుండి మధ్యాహ్నం 12 గంటలవరకు జరుగనున్న ఈ పరీక్షల్లో ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు మెత్తం 55909మంది హాజరు కానున్నారని తెలిపారు. పరీక్షలకు హాజరైయ్యే విద్యార్థులు గంట ముందుగా కేంద్రాలకు చేరుకునేలా ప్రణాళిక రూపొందించుకుకోవాలని, నిర్ణీత సమయానికి ఒక్క నిముషం ఆలస్యంగా వచ్చిన పరీక్షాకేంద్రాలోనికి అనుమతించబోమని స్పష్టంచేశారు. 95 పరీక్షాకేంద్రాల్లో ఒక సెల్ఫ్ సెంటర్, 7 సమస్యాత్మక కేంద్రాలు ఉన్నాయని, సమస్యాత్మక కేంద్రాల్లో అదరపు బలగాలను, ఏర్పాటుచేశామన్నారు. అన్నీ కేంద్రాల్లో సిసి కెమోరాలను ఏర్పాటుచేశామని,ఈ కెమెరాలను ఆర్ఐఓ కార్యాలయం నుండి పర్యవేక్షించటం జరుగుతుందన్నారు. పరీక్షాల సమయంలో ప్రయివేట్ కళాశాలలు హాల్ టిక్కెట్స్ ఇవ వ్వకుండా విద్యార్థులను ఇబ్బందులకు గురిచేస్తే ఉపేక్షించబోమని, కళాశాలలతో సంబందంలేకుండా విద్యార్థులు ఆల్‌లైన్‌లో హాల్ టిక్కెట్స్ డౌన్‌లోడ్ చేసుకుని పరీక్షలకు హాజరు కావచ్చన్నారు. కేంద్రాలోనికి ఎటువంటి సెల్స్‌ఫోన్స్ అనుమతిలేదన్నారు. కేవలం ఇన్‌చార్జ్ మాత్రమే బోర్డు ఇచ్చిన సెల్‌ని నిర్ణీత సమయంలో వినియోగించేందుకు అనుమతి ఉందన్నారు. దూర ప్రాంత విద్యార్థులు కేంద్రాలకు చేరుకునేందుకు వీలుగా ఆర్టీసీ అధికారులతో చర్చించి ప్రత్యేక బస్సులను ఏర్పాటుచేయటం జరిగిందన్నారు. అలాగే వేసవిని దృష్టిలో ఉంచుకుని వైద్యశాఖ ఆద్వర్యంలో అన్నీ కేంద్రాల్లో అత్యవసర మెడికల్ కిట్స్, ఓఆర్ఎస్ ప్యాకెట్స్, మంచినీటి సౌకర్యాలను కల్పించామన్నారు. విద్యుత్‌కు అంతరాయం రాకుండా చర్యలు తీసుకున్నామని పేర్కొన్నారు. పరీక్షలకు హాజరైయ్యే మహిళా విద్యార్థులను తనిఖీచేసేందుకు ప్రత్యేక ఏర్పాటుచేయ్యాలని సూచించారు. పరీక్షల నిర్వహణలో విద్యార్థులకు ఎదురైన సమస్యలను త్వరిత గతిన పరిష్కరించేందుకు తమ కార్యాలయంలో కం ట్రోల్ రూం నెంబర్ 0861-2320312 నెంబర్‌కు కాల్‌చేయ్యాలని కోరారు. పరీక్షలను పక్కాగా నిర్వహించేందుకు 95మంది చీఫ్ సూపరింటెండెంట్‌లను , 95మంది డిపార్ట్‌మెంట్ అధికారులను, 36మంది కస్టోడియన్‌లను,22మంది ప్రత్యేక అధికారులను, ఆరు ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందాలను, 6 సిట్టింగ్ స్క్వాడ్ బృందాలను నియమించామన్నారు. పరీక్షల నిర్వహణ సమయంలో కేంద్రాల వద్ద144 సెక్షన్ అమలులో ఉంటుందని నిభందలను అతిక్రమించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవటం జరుగుతుందన్నారు. పరీక్షలు పారదర్శకంగా జరిగేందుకు అవసరమైన అన్నీ చర్యలు తీసుకున్నామన్నారు.ఈ సమావేశంలో జిల్లా వృత్తి విద్యాశాఖ అధికారి మధుబాబు, డిఈసి సభ్యులు బాల సుబ్బారెడ్డి, వెంకటేశ్వర్లు, తదితరులుపాల్గొన్నారు.

# సకాలంలో టాక్స్ చెల్లించండి

**వింజమూరు,మార్చి14ప్రభాతవార్త:** వాహనదారులు చెల్లించాల్సిన అన్ని రకాల టాక్స్‌లను సకాలంలో చెల్లించాలని కావలి ఆర్‌టిఓ సుధాకర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం వాహనతనిఖీల్లో భాగంగా వింజమూరు వచ్చారు. అధికలోడుతో వెళుతున్న వాహనాలను గుర్తించి వాటిపై కేసు నమోదు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రోడ్డు ట్రాన్స్‌పోర్ట్ కమీనర్ ఆదేశాల మేరకు 99శాతం వాహనటాక్స్‌లు వసూలుకు ప్రణా ళికలను సిద్ధం చేశామన్నారు. వాహనదారులు సకాలంలో టాక్స్‌లు చెల్లించాలన్నారు. టాక్స్ చెల్లించనివారు పట్టుబడితే రెట్టింపు టాక్స్ చెల్లించాలన్నారు. ప్రతి వాహనదారుడు డ్రైవింగ్‌లైసెన్సు, వాహన ధృవీకరణ పత్రాలను వాహనంలో ఉంచుకోవాలన్నారు. ట్రాఫిక్ నిబంధనలను పాటిస్తూ వాహనాలను నడపాలన్నారు. ఈకార్యక్రమంలో ఎంవిఐ సుందరం , సిబ్బంది పాల్గొన్నారు.

# నులిపురుగుల నివారణకు ఆల్బెండజోల్ మాత్రలు వేసుకోవాలి



**నెల్లూరు,మార్చి14 ప్రభాతవార్త-విద్య** నులిపురుగుల నివారణకోసం 1నుండి 19సంవత్సరాల వయస్సు కలిగి వారు అందరూ తప్పక ఆల్బెండజోల్ మాత్రలు వినియోగించాలని జిల్లా కలెక్టర్ కేవిఎన్.చక్రధర్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం నగరంలోని స్థానిక దర్గామిట్ట జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు.

జాతీయ నులిపురుగుల నిర్మూల దినోత్సవం సందర్భంగా ఇచ్చే ఆల్బెండజోల్ మాత్రలను వినియోగించటం ద్వారా చిన్నారులు అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కొకుండా జాగ్రత్తగా ఉంటారన్నారు. అలాగే రక్తహీనతకు గుర్తికాకుండా ఉంటారన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్నీ పాఠశాలలు, అంగన్ వాడీల్లో ఉన్న 5.30లక్షల మంది పిల్లలకు ఈ మందును ఇవ్వటం జరిగిందన్నారు. జాతీయ పోలీయో దినోత్సవాన్ని ఏవిధంగా నిర్వహిస్తామో అదే విధంగా ఈ నులిపురుగుల నిర్మూల దినోత్సవాన్ని నిర్వహించటం జరుగుతుందన్నారు. విద్య, వైద్య ప్రమాణాల్లో జిల్లా ముందంజలో ఉందని, రానున్నరోజుల్లో అన్నీ శాఖలు సమన్వయంతోపనిచేసి చదువుకు దూరమైన చిన్నారులను తిరిగి బడిలో చేరేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జిల్లా వైద్యాధికారి డాక్టర్ పెంచలయ్య మాట్లాడుతు పిల్లలు నులిపురుగుల బారిన పడకుండా ప్రతి ఆరునెలలకు ఓ సారి డీవార్మింగ్ చేయ్యాలని సూచించారు. అనంతరం విద్యార్థులకు మందును పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సర్వశిక్ష ఏపిసి ఉషారాణి, విద్యాశాఖ ఏడీ నారాయణ జయమ్మ, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుంచి శనగపంట కొనుగోలు

**నెల్లూరు అర్బన్,మార్చి14,ప్రభాతవార్త** జిల్లాలో 2022-2023 రబీ సీజన్లో 7228హెక్టార్లలో శనగ పంటను సాగుచేసి ఉన్నారని ప్రభుత్వం వారి నాణ్యత ప్రమాణాలములు కలిగివున్న శనగ పంటకు ఒక క్వింటాలుకు 5,335రూ కనీస మద్దతు ధరగా ప్రకటించి ఉన్నారని జాయంట్ కలెక్టర్ కూర్మనాధ్ ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతి రైతు భరోసా కేంద్రం పద్దతిలో శనగ పంట మార్కెట్ ధర కనీసం మద్దతు ధర కన్నా తక్కువ ఉన్న ఎడల మార్కెట్ ఫెడ్/నాఫెడ్ ద్వారా ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రం ద్వారా నేరుగా రైతు వద్ద నుంచి శనగ పంటన కొనుగోలు చేయుటకు నిర్వహించడం జరుగుతుందని ఇందులోగాను రైతు ముందుగా గ్రామ వ్యావసాయ సహాయకులను సంప్రదించి ఈ పంట నమోదు కాబడి నటువంటి విస్తీర్ణం అనుసరించి ముందుగా రిజిస్ట్రేషన్ చేసుకోగలరు.ఇది రిజిస్ట్రేషన్ ప్రక్రియ మార్చి6 నుండి 15 రోజుల వరకు జరుగుతుందని తెలిపారు.రిజిస్ట్రేషన పూర్తయిన తర్వాత రైతులు క్రోడీకరించిందుగా చిన్నసన్న కారు రైతుల నుండి తదుపరి మాత్రమే పెద్ద రైతుల నుండి పట్ట ఉత్పత్తిని కొనుగోలు చేస్తారని తెలిపారు.ప్రతి రైతు నుంచి రోజులు 25క్వింటాలు పంట ఉత్పత్తిని మాత్రమే కొనుగోలు చేయడం జరుగుతుందన్నారు. గ్రామవ్యవసాయ సహాయకులను సంప్రదించాలని కోరారు.రైతులు తమ పంటను బాగా ఆరబెట్టుకొని నాణ్యత ప్రమాణాలుములకునట్టుగా ఫేమస్చాతం 14శాతం కన్న తక్కువ ఉంటునట్టు చూసుకొని తమకు కేటాయించబడిన కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఆధారంగా రైతులకు ముందస్తు కొనుగోలు తేదీలు కేటాయించడం జరుగుతుందని ఆయా తేదీల్లో కొనుగోలు కేంద్రం ఇన్‌చార్జిని సంద్రించి పంట ఉత్పత్తిని తీసుకుని రావాలని తెలిపారు.

# అసెంబ్లీకి రూరల్ ఎమ్మెల్యే పాదయాత్ర

**నెల్లూరు(హరనాధపురం), మార్చి14,ప్రభాతవార్త** మార్చి 15వ తేది ఉదయం 8:15నిమిషాలకు వెలగపూడి లోని మారుతి సుజికీ షోరూమ్ నుంచి అసెంబ్లీ సమావేశాలకు పాదయాత్రగా వెళ్లనున్నట్లు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ప్రకటించారు.తన నియోజకవర్గంలోని సమస్యల ప్లకార్డులను ప్రదిర్శిస్తూ అసెంబ్లీకి పాదయాత్ర చెస్తున్నామని ఒక ప్రకటన విడుదల చేశారు.

# ఆర్టీసి బస్సు కింద పడి కండక్టర్ భర్త మృతి





**కావలి, మార్చి 14 ప్రభాతవార్త** కావలి ఆర్టీసి డిపోలో కండక్టర్‌గా పనిచేస్తున్న సుభాషణమ్మ కళ్లెదుటే భర్త సుబ్బరాయుడును ఆర్టీసి బస్సు ఢీకొనడంతో చక్రాల కింద పడి అక్కడికక్కడే మృతి చెందిన సంఘటన అందర్ని కలవరపరిచింది. మంగళవారం ఉదయం ఆర్టీసి డిపో అవరణలో జరిగిన ఈ సంఘటన ఆ ప్రాంతాన్ని శోకసంద్రంలో ముంచెత్తింది. కళ్లెదుటే భర్తను పోగొట్టుకున్న ఆర్టీసి కండక్టర్ సుభాషణమ్మ రోదనలు అందరి కళ్లు చెమర్చాయి. వివరాలు ఇలావున్నాయి. రోజు మాదిరిగానే ఉదయం 6 గంటల సమయంలో కండక్టర్‌గా పనిచేస్తున్న తన భార్య సుభాషణమ్మను ఆర్టీసి గ్యారేజిలో వదిలిపెట్టేందుకు సుబ్బరాయుడు మోటార్‌బైక్‌పై తీసుకెళ్లాడు. ఆమెను డిపోలో దించి వస్తుండగా ఆర్టీసి హైర్ బస్సు ఢీకొనడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఇంటర్మీడియట్ పరీక్షలకు పటిష్ట బందోబస్తు



**నెల్లూరు క్రైమ్, మార్చి14, ప్రభాతవార్త** మార్చి 15వ తేదీ నుండి జరిగే ఇంటర్మీడియేట్ పరీక్షలకు పగడ్బందీగా పటిష్ట బందోబస్త ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ పి.విజయరావు తెలిపారు.ఈ సంద్భంగా జిల్లా పోలీసు కార్యాలయం నందు పోలీస్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 82సెంటర్లలో మార్చి 15 నుండి ఏప్రిల్ 4 వరకు జరగనున్న ఇంటర్ పరీలక్షలు ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 12గంటల వరకు జరుగు తాయని వివరించారు.పరీక్ష కేంద్రాలలో విద్యార్థులను ఉదయం 8:30నుండి 9గంటల వరకు మాత్రమే అనుమతిస్తారు.9గంటలకు ఒక్క నిమిషం ఆలస్యమైనా పరీక్ష కే ందంలోనికి అనుమతించబోరని, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు ఈ విషయాన్ని గమనించి నిర్ణీత సమయంలోగా పరీక్ష కేంద్రాల వద్దకు చేరుకోవాలని సూచించారు.పరీక్షా పత్రాలు భద్రపరిచే స్ట్రాంగ్ రూమ్స్ నుండి పేపర్ల కేంద్రాలకు తరలించుట,సమాధాన పత్రాలు తీసుకెళ్లే వరకు సమీక్షించే అధికారులకు తగిన ఆదేశాలు జారీ చేశారు.ఎలాంటి అవకతవకలకు అవకాశం లేకుండా అప్రమత్తంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులో ఉన్నందున పరీక్షా కంద్రాల వద్ద గుమికూడుట,బయట వ్యక్తులు ఉండరాదని తెలిపారు.పరీక్షా కేంద్రాలలో ఎలాంటి స్మార్ట్ వాచ్,మొబైల్ ఫోన్స్,ఐపాడ్ మరియు ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలకు అనుమతి లేదు.పరీక్షా కేంద్రాల సమీపంలోని అన్ని జిరాక్స్ సెంటర్లను మూసివేయాలని అధికారులకు తెలిపారు.పరీక్షా కేంద్రాలో కి విద్యార్థులతో పాటు పరీక్షా కేంద్రాల వద్ద విధులు నిర్వహించే అన్ని శాఖల సిబ్బందికి కూడా మొబైల్‌ఫోన్లు, ఎటువంటి ఎలక్ట్రానిక్ పరికరాలను అమమతి లేదని స్పష్టం చేశారు.పరీక్షలను సజావుగా,ప్రశాంత వాతావరణం లో నిర్వహించేందుకు అన్ని విభాగాల సమన్వయముతో పరీక్షా కేం ద్రాలు సందర్శించి కనీస సౌకర్యాలు,సిసి కెమెరాలు ఉండేలా ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.ఆయా పరీక్ష కేంద్రాల వద్ద ట్రాఫిక్‌కు ఎటువంటి అంతరాయం లేకుండా ఉండేలా సంబంధిత పోలీస్ అధికారులు చర్యలు చేపట్టాలని వివరించారు. ఎవరైనా చిట్టీలు,మాస్ కాపీయింగ్,మాల్‌ప్రాక్టీస్‌కు పాల్పడితే వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడ జరుగుతుందన్నారు.

# ఏడున్నర లక్ష విలువ చేసే వంద బ్యాటరీలు పట్టుకున్న పోలీసులు



**కావలి, మార్చి 14 ప్రభాతవార్త** సెల్‌ఫోన్ టవర్లకు ఉపయోగించే బ్యాటరీలు చోరీలు చేస్తున్న దొంగల ముఠాను కావలి పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. దాదాపు 7 లక్షల 40 వేల రూపాయల విలువ చేసే వంద బ్యాటరీలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఐదు మంది దొంగల్ని అరెస్ట్ చేసి వారి వద్ద వున్న వంద బ్యాటరీలతో పాటు ఆటో,మోటార్‌బైక్, టూల్ కిట్లను స్వాధీనం చేసుకున్నారు. కావలి రూరల్ సర్కిల్ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కావలి డిఎస్పీ వెంకట రమణ మాట్లాడారు.

వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలలో రాత్రి వేళలలో ఆటోలలో తిరుగుతూ సెల్‌టవర్ల వద్ద వున్న పవర్‌రూమ్ తాళాలను పగులగొట్టి అక్కడ వున్న బ్యాటరీలను ఈ ముఠా దొంగిలించుకొని పోతుందన్నారు. జిల్లా ఎస్పీ విజయరావు ఆదేశాల మేరకు బ్యాటరీలు చోరీ చేసే ముఠా కోసం గాలింపు చర్యలు చేపట్టామన్నారు. కావలి ముసునూరు పమిడి కాలేజి సమీపంలో బ్యాటరీ దొంగల్ని చాకచక్యంగా పట్టుకొని వివరాలు సేకరించామన్నారు.

**దొంగలందరూ ముసునూరు ఇందిరమ్మ కాలనీవాసులు...**

సెల్‌ఫోన్ టవర్లకు ఉపయోగించే బ్యాటరీలను కావలి మున్సిపాల్టీ పరిధిలోని ముసునూరు ఇందిరమ్మ కాలనీకి చెందిన వారు చోరీ చేస్తున్నారని కావలి డిఎస్పీ వెంకట రమణ తెలిపారు. దార్ల తిరుపతి, దార్ల శ్రీను, పర్నాపు కళ్యాణం, దార్ల శ్రీను, దార్ల చిన్నాలను అరెస్ట్ చేసి వారి వద్ద వున్న బ్యాటరీలను, వాహానాలను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. దార్ల మహేష్, పర్నాపు అల్లూరయ్యలు పరారులో వున్నారని వారిని కూడా త్వరలో పట్టుకుంటామన్నారు.

**పలు పోలీస్ స్టేషన్ల పరిధిలో చోరీలు చేసిన బ్యాటరీలు...**

ఈ దొంగల ముఠా కావలి రూరల్ పోలీస్ స్టేషన్, బిట్రగుంట పోలీస్ స్టేషన్, ఎస్ఆర్ పురం పోలీస్ స్టేషన్, కోవూరు పోలీస్ స్టేషన్, దగదర్తి, కొడవలూరు, జలదంకి పోలీస్ స్టేషన్ల పరిధిలోని గ్రామాలలో సెల్‌టవర్ రూమ్‌లలో బ్యాటరీలు చోరీ చేసిన కేసులు నమోదయ్యాయన్నారు. ఈ సమావేశంలో కావలి రూరల్ సర్కిల్ ఇన్స్‌పెక్టర్ యం.రాజేష్, ఎస్ఐ వెంకట్రావులు పాల్గొన్నారు. కావలి డిఎస్పీ వెంకట రమణ పర్యవేక్షణలో రూరల్ సిఐ రాజేష్ నేతృత్వంలో పోలీస్ సిబ్బంది బ్యాటరీల చోరీల దొంగల్ని పట్టుకున్నారు. జిల్లా ఎస్పీ విజయరావు పోలీస్ బృందాన్ని అభినందించారు.

# నులిపురుగుల మందు వేసిన జిల్లా అధికారి



**సంగం మార్చి 14 ప్రభాతవార్త** సంగం గురుకుల పాఠశాలలో జాతీయ నులుపురుగుల నివారణా దినోత్సవం సందర్భంగా జిల్లా టిబి కం ట్రోల్ అధికారి వెంకట ప్రసాద్,డాక్టర్ ప్రతిమ విద్యార్దులు నులుపురుగుల మందును వేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతు పిల్లలు విధిగా నులుపురుగుల మందు వేసుకోవాలని తద్వారా పలురకాల వ్యాధుల నుండి దూరం కావచ్చునని వారు సూచించారు.అలాగే వ్యక్తి గత పరిశుభ్రత కూడా చాలా కీలకమని తెలిపారు.ఈకార్యక్రమంలో వైద్యసిబ్బంది, గురుకుల పాఠశాల ఉపాధ్యాయులున్నారు.

# యుటిఎఫ్ ఆధ్వర్యంలో మెగా టాలెంట్‌టెస్ట్

**వింజమూరు, మార్చి14ప్రభాతవార్త:** మండల కేంద్రమైన వింజమూరులో యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఉదయగిరి నియోజకవర్గ స్థాయిలో 10వ తరగతి విద్యార్థులకు ఈనెల 19న మెగా టాలెంట్‌టెస్ట్‌ను నిర్వహిస్తున్నట్లు యుటిఎఫ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి.చెంచలబాబు, గౌరవాధ్యక్షులు ఆర్.వెంకటేశ్వర్‌రెడ్డి, అధ్యక్షులు కె.రామయ్య, ప్రధానకార్యదర్శి ఎం.వీరాంజనేయులు, కోశాధికారి యు. వెంకటేశ్వర్లు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాలుర ఉన్నతపాఠశాల వేదికగా కాకర్ల చారిటబుల్ ట్రస్ట్ చైర్మెన్ సురేష్ సౌజన్యంతో ఉదయం 10గంటలకు విద్యార్థులకు ప్రతిభా పరిక్ష నిర్వహిస్తారన్నారు. కాకర్ల ట్రస్ట్ చైర్మెన్ సురేష్ 50వేల రూపాయలను అందించారన్నారు. నియోజకవర్గంలోని అన్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలు, మోడల్‌స్కూల్స్, ఎపిఆర్ఎస్, కెజిబిఎస్, ఎయిడెడ్ ఉన్నతపాఠశాలల్లో 10వ తరగతిచదువుతున్న ఈ పరిక్షల్లో పాల్గొనవచ్చని తెలిపారు. టాలెంట్‌టెస్ట్‌లో ప్రతిభ చూపిన వారికి బహుమతులు ఉంటాయని యుటిఎఫ్ శాఖ తెలిపారు. హాజరయ్యే విద్యార్థులు తమ పేర్లను 15వ తేదీలోపు యుటిఎఫ్ కార్యాలయంలో నమోదు చేసుకోవాలని వారు తెలిపారు.

# పదో తరగతి పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు



**నెల్లూరు అర్బన్,మార్చి14,ప్రభాతవార్త** జిల్లాలో ఏప్రిల్ 3వ తేదీ నుండి 18వ తేదీ వరకు నిర్వహించనున్న పదో తరగతి పరీక్షలకు ఎటువంటి లోటుపాట్లు లేకుండా పకడ్బందీగా అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు అధికారులను ఆదేశించారు.మంగళవారం ఉదయం కలెక్టర్ వారి క్యాంపు కార్యాలయంలో పదోతరగతి పరీక్షలనిర్వహణపై సంబంధిత అధికారులతో సమన్వయ కమిటీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ ఎగ్జామ్స్ రామారావు జిల్లాలో పరీక్షల నిర్వహణకు చేపడుతున్న ఏర్పాట్లను కలెక్టర్‌కు వివరించారు.అనంతరం జిల్లా కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు మాట్లాడుతూ మాట్లాడుతూ జిల్లాలో 172పరీక్షా కేంద్రాల్లో 29401 మంది విద్యార్థులు పదోతరగతి పరీక్షలకు హాజరవుతున్నారని,కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్ల మధ్య ఏప్రిల్ 3వ తేదీ నుండి 18వ తేదీ వరకు ఉదయం 9:30గంటల నుంచి మధ్యాహ్నం 12:45గంటల వరకు పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.రూట్ ఆఫీసర్లు ముందుగానే అన్ని పరీక్షా కేంద్రాలను క్షుణ్ణంగా పరిశీలించి చెక్ లిస్ట్ ప్రకారం అన్ని సౌకర్యాలు ఉండేలా చర్యలు చేపట్టాలన్నారు.ప్రధానంగా పరిక్షా కేంద్రాల్లో ఏ ఒక్క విద్యార్థికి ఎటువంటి ఇబ్బందులు లేకుండా మౌళిక వసతులు సమకూర్చాలన్నారు. విద్యుత్,త్రాగునీరు,మరుగుదొడ్లు,కుర్చీలు వంటి వసతులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. విద్యార్థుల రాకపోకలకు ఇబ్బంది లేకుండా రావాణా సౌకర్యాలు కలి ్పంచాలన్నారు. అలాగే పరీక్షా కేంద్రాల సమీపంలో జెరాక్స్ షాపులను మూసివేసి 144సెక్షన్ అమలు చేయాలని సూచించారు.పరిక్షా కేంద్రాలను తనిఖీ చేసేందు కు 10ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలను,18మంది రూట్ ఆఫీసర్లను,18మంది అదనపు రూట్ ఆఫీసర్లను,పరిక్షాకేంద్రాల్లో పర్యవేక్షణకు 172మంది డిపార్ట్మెంటల్ ఆఫీసరలను నియమించినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

**ఏప్రిల్ 3నుండి ఏపి ఓపెన్ స్కూల్ పరీక్షలు....**

ఏప్రిల్ 3వ తేదీ నుండి 17వ తేదీ వరకు ఏపి ఓపెన్ స్కూల్ 10వ తరగతి,ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించనున్నట్లు కలెక్టర్ కెవిఎన్ చక్రధర్‌బాబు తెలిపారు.10వ తరగతి సంబంధించిన 1207 మంది విద్యార్థులు,3090 మందిఇంటర్ విద్యార్థులు ఆంధ్రప్రదేశ్ సార్వత్రిక విద్యాపీఠం వారు నిర్వహించే ఈ పరీక్షలకు హాజరుకానున్నారని వీరికి 23పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు.మధ్యాహ్నం 2:30గంటల నుంచి సాయంత్రం 5:30గంటల వరకు పరీక్షలు జరగనున్నట్లు చెప్పారు.ఏప్రిల్ 18వ తేదీ నుంచి 23వ తేదీ వరకు ఓపెన్ ఇంటర్ విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు నిర్వహించనున్నట్లు చెప్పారు.ఈ పరీక్షల నిర్వహణకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని చర్యలు చెపట్టాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు.ఈ సమావేశంలో జడ్పీ సీఈవో చిరంజీవి, ఆర్ఐఓ వరప్రసాద్,నగరపాలక సంస్థ డిప్యూటీ కమీషనర్ చెన్నుడు,వివిధ శాఖల అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## దామరమడుగు హైస్కూల్‌లో నులుపురుగుల దినోత్సవం



**బుచ్చి మార్చి 14 ప్రభాతవార్త** జాతీయ నులుపురుగుల దినోత్సవం సందర్భంగా దామరమడుగు జిల్లా ప్రజాపరిషత్ ఉన్నత పాఠశాల లో వైద్య ఆరోగ్యశాఖ ఆద్వర్యంలో నులుపురుగుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈకార యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎం సుదాకర్ అద్యక్షత న నిర్వహించారు. దామరమడుగు ఎంపిటిసి జి మనోరమ పాల్గోన్నారు. అనంతరం ఆమె మాట్లాడుతు ప్రతి ఒక్కరు చేతులు శుభ్రంగా కడుక్కోవాలని అన్నారు. అలాగే చల్లని పదార్ధాలు తినకూడదు అని ఈగలు ముసిరిన పదార్ధాలు తినకూడదని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో పంచాయితీ సెక్రటరీలు వి రామ్‌మోహన్, ఎఎన్ఎం రాజే శ్వరీ, ఎంపిహెచ్‌మేల్ ఎస్‌డి ఇంతియాజ్, సచివాలయం ఎఎన్ఎం ఆర్ అరుణ, ఆశావర్కర్స్, వి పద్మజ, ఉపాద్యాయులు పాల్గోన్నారు.

## వేసవిలో బొగ్గు కొరతపై ప్రశ్నించిన ఎంపీ వేమిరెడ్డి

**హరినాధపురం, మార్చి14, ప్రభాతవార్త** రానున్న వేసవిలో విద్యుత్ రంగానికి బొగ్గు కొరత ఏర్పడే అవకాశం, ఆంధ్రప్రదేశ్‌తో సహా అన్ని పవర్ ప్లాంట్‌లలో బఫర్ స్టాక్‌లను నిర్ధారించడానికి మంత్రిత్వశాఖ తీసు కుంటున్న చర్యల వివరాలను అడిగారు. బొగ్గు కొరతనుతీర్చడానికి ఎన్‌టి పిసి 150మిలియన్ టన్నుల బొగు ్గను దిగుమతి చేసుకోవాలని యోచిస్తోందా అని ప్రశ్నించారు. కంపెనీలు వినియోగించుకున్న బొగ్గులో 10 శాతం దిగుమతి చేసుకోవడానికి ప్రభుత్వ అనుమతిపై థర్మల్ పవర్‌కంపెనీలు 10శాతం శ్లాబును 25శాతానికి పెంచాలని డిమాండ్ చేస్తున్నాయా అని ప్రశ్నించారు. ఏ విధమైన నిర్ణయం తీసుకున్నారని అడిగారు. బొగ్గు దిగుమతులపై రాష్యా-ఉక్రెయిన్ యుద్ధం ప్రభావం గురించి తెలుపమని ప్రశ్నించారు. స్పందించిన కేంద్రమంత్రి ఆర్.కె.సింగ్ సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ దేశంలోని బొగ్గు ఆధారిత థర్మల్ పవర్‌ప్లాంట్ బోగ్గు నిల్లల స్థితిని రోజువారీగా పర్యవేక్షిస్తుందని తెలిపారు. మే నెల నాటికి థర్మల్ పవర్‌ప్లాంట్ వద్ద అందు బాటులో ఉన్న బొగ్గు నిల్లల 12రోజుల ప్లాంట్ నిర్వహణకు సరిపోయే సుమారు 34మెట్రిక్‌టన్నులు ఉన్నా యన్నారు. సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథీరిటీ జారీ చేసిన బొగ్గు నిల్వ నిబంధనలలో ఇది దాదాపు 50శాతం అని తెలిపారు. వేసవిలో గరిష్ట డిమాండ్ 230జిడబ్ల్యూ వరకు ఉంటుందని అంచనా వేశామని గరిష్ఠ డిమాండ్‌కు తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. విద్యుత్, బొగ్గు, రైల్వే తదితర కంపెనీ ప్రతినిధులతో ఇంటర్-మి నిస్టీరియల్ సబ్‌గ్రూప్ ఏర్పాటు చేశామని తెలిపారు. బొగ్గు సరఫరా, బొగ్గు స్టాక్ పొజిషన్‌ను తగ్గించడంతో పాటుపవర్ సెక్టార్ ఆకస్మిక పరిస్థితులను ఎదుర్కోవడానికి పలు కార్యాచరణ నిర్ణయాలు తీసుకోవడానికి క్రమం తప్పకుండా సమావేశం కోవాలని సూచించామన్నారు. ఇంటర్ మినిస్టీరిల్ కమిటీ వృద్ధిని పర్యవేక్షిం చడానికి, బొగ్గు సరఫరా, విద్యుత్ ఉత్పత్తి సామర్ధ్యం తెలుసుకునేందుకు ఏర్పాటు చేయబడిందన్నారు. విద్యుత్ చట్టంలోని సెక్షన్11ప్రకారం దిగుమతి చెసుకున్న బొగ్గు ఆధారిత ప్లాంట్‌లు పూర్తి సామర్ధ్యంతో పనిచేయడానికి శక్తిని ఉత్పత్తి చేయడానికి ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. ఏప్రిల్, మే నెలల్లో ఎటువంటి అంతరాయం కలిగించవద్దని థర్మల్ పవర్ ప్లాంట్‌లను మినిస్ట్రీఆఫ్ పవర్ ఆదేశించిందని తెలపారు.

## నులిపురుగుల నిర్మూలనకు కృషి

**దుత్తలూరు, మార్చి14, ప్రభాతవార్తః** జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంలో భాగంగ దుత్తలూరు మండలంలోని అన్ని పాఠశాలల విద్యార్ధులకు, అంగన్‌వాడీ కేంద్రాల చిన్నారులకు నులిపురుగుల నిర్మూలనా మాత్రలు పంపిణిచేశారు. ఈసందర్భంగ ఎ.పి మోడల్‌స్కూల్‌నందు ఎం.పి.డి.ఒ సాయిప్రసా ద్, వైద్యాదికారుడుడాక్టర్ ఆయుబ్‌ల ఆద్వర్యంలో విద్యార్ధులకు నులిపురుగుల నిర్మూలపపై అవగాహన కల్పిం చారు. అలాగే దగ్గరుండి విద్యార్ధులచే మాత్రలు మింగించారు. ఈకార్యక్రమంలో సి.హెచ్.ఒ ఓంకారయ్య, హెల్త్ అసిస్టెంటు నారాయణ, పంచాయతీ కార్యదర్శి నాజుముల్ల తదితరులు పాల్గొన్నారు.

## రానున్న ఎన్నికల్లో పవన్‌కళ్యాణ్ ముఖ్యమంత్రి కావడం ఖాయం




**కావలి, మార్చి 14 ప్రభాతవార్త** రానున్న అసెంబ్లీ ఎన్నికలలో జనసేన వ్యవస్థాపక అధ్యక్షులు పవన్‌కళ్యాణ్ ముఖ్యమంత్రిగా గద్దెనెక్కడం ఖాయమని కావలి జనసేన పార్టీ నేతలు తెలిపారు. మచిలీపట్నంలో జరు గుతున్న జనసేన పార్టీ 10వ బహిరంగ సభకు జనసేన పార్టీ కావలి నియోజకవర్గ ఇన్‌చార్జ్ అళహరి సు ధాకర్ ఆధ్వర్యంలో 200 మంది జనసైనికులు మంగళవారం బస్సులు బయలుదేరారు. కావలి పట్టణ బిపి ఎస్ సెంటర్ ఎదురుగా ఈ బస్సుకు జనసేన నేతలు జెండా ఊపారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్ర మం లో జనసేన పార్టీ నెల్లూరు జిల్లా కార్యదర్శి సమ్మను వెంకట సుబ్బయ్య, పట్టణ అధ్యక్షుడు పొబ్బా సాయి విఠల్, అధికార ప్రతినిధి రిషికేష్, నాయకుడు తిరుమలశెట్టి సుధీర్‌లు మాట్లాడారు. జనసేన పార్టీ అధినేత పవన్‌కళ్యాణ్ పిలుపు మేరకు కావలి నుండి అళహరి సుధాకర్ నాయకత్వంలో 200 మంది కార్యకర్తలతో మచిలీపట్నంలో జరుగుతున్న జనసేన పార్టీ 10వ ఆవిర్భావ దినోత్సవ భారీ బహిరంగ సభకు తరలి వెళ్తున్నామన్నారు. పవన్‌కళ్యాణ్ సభలకు ప్రజలు, యువత స్వచ్ఛందంగా భారీగా తరలివస్తున్నారన్నారు. 2024 అసెంబ్లీ ఎన్నికలలో పవన్‌కళ్యాణ్ ముఖ్యమంత్రి అవుతారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నేతలు వెంకయ్య, నాగార్జున, ఆలా శ్రీనాథ్, మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## జివిఎస్‌ఎం ప్రభుత్వ కళాశాలలో నులిపురుగుల నివారణ దినోత్సవం




**ఉలవపాడు, మార్చి14, ప్రభాతవార్త** మంగళవారం జివిఎస్‌ఎం ప్రభుత్వ కళాశాల ఉలవపాడు నందు రసాయనశాస్త్ర విభాగం, ఎన్‌ఎస్‌ఎస్, ప్రాధమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది ఆధ్వర్యంలో సంయుక్తంగా జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవాన్నికళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ జి.సాయిసురేష్ అధ్యక్షతన నిర్వహించారు. ఇందులో భాగంగా ప్రాధమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది విద్యార్ధులకు అల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్ధినీ విద్యార్ధులు పాల్గొన్నారు.

## నేటినుండి ఇంటర్ పరీక్షలు.. పకడ్బందీ ఏర్పాట్లు



**కలిగిరి, మార్చి14, ప్రభాతవార్త;**నేటినుండి కలిగిరి మోడల్‌స్కూల్లో ప్రథమ, ద్వితీయ ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయని కలిగిరి ఎపి మోడల్ స్కూల్ ప్రిన్‌పాల్ ఎ. శ్రీను తెలిపారు. పరీక్షలకు సంభందించిఅన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. మోడల్సఉక్కూల్లో మొత్తం 274మంది విధ్యార్దులు పరీక్షలు రాస్తున్నట్లు ప్రిన్స్‌పాల్ తెలిపారు. ఇందులో ప్రథమసంవత్సరం పరీక్షలు రాసే విధ్యార్దులు 151మందికాగా ద్వితీయ సంవత్సరం పరీక్షలు రాసే విద్యార్దులు123మంది ఉన్నారన్నారు. వీరుకాక ప్రవేట్‌గా పరీక్షలకు హాజరయ్యే విద్యార్దులుకూడా ఉన్నారన్నారు. వీరందరూ పరీక్షలు రాసేందుకు అన్నిఏర్పాట్లు పూర్తిచేయడం జరిగిందన్నారు. విధ్యార్దులుకూడా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాయాలన్నారు. పరీక్షలకు హాజరయ్యే ప్రతిఒక్కరూ మాస్క్ తప్పనిసరిగా తెచ్చుకోవాలని ప్రిన్స్‌పాల్ తెలిపారు. ఈ క్రమంలో పరీక్షలసమయంలో ఏవిధంగా నడచుకోవాలో అనేదానిపై మంగళవారం డిఓ షేక్ అహ్మద్, స్పెషలాఫీసర్ వెంకట్రావుతో కలిసి ఇన్విజిలేటర్లతో సమావేశం ఏర్పాటు చేసి గైడ్‌లైన్స్ ఇవ్వడం జరిగిందన్నారు.

## ఆర్టీసి బస్సు ఢీకొనడంతో వృద్దుడికి తీవ్ర గాయాలు



**కావలి, మార్చి 14 ప్రభాతవార్త** కావలి ఆర్టీసి డిపో ఆవరణలో మంగళవారం ఆర్టీసి హైర్ బస్సు ఢీకొన డంతో వృద్దుడికి కాలు విరిగి తీవ్ర గాయాల పాల య్యాడు. గాయాలపాలైన కొమ్మి అంజయ్య వైద్య శాలలో చికిత్స పొందుతున్నాడు. వివరాలు ఇలావు న్నాయి. నెల్లూరు జిల్లా గుడ్లూరు మండలం చినపవని గ్రామానికి చెందిన 80 ఏళ్ళ కొమ్మి అంజయ్యను కం దుకూరు డిపో హైర్ బస్సు ఢీకొనడంతో తీవ్ర గా యాలపాలయ్యాడు. ఆయన పరిస్థితి విషమంగా వుం ది. వన్‌టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## పవన్ కళ్యాణ్ సభకు బయలుదేరిన జనసైనికులు



**కలిగిరి, మార్చి14, ప్రభాతవార్త;**జనసేన అధినేత పవన్ కల్యాణ్ మచిలీపట్నంలో చేపడుతున్న పదవ పర్టీ ఆవిర్బావ సభకు కలిగిరి మండలంనుండిజనసైనికులు మంగళవారం బయలు దేరారు. ప్రత్యేక వాహనాల్లో బయలు దేరిన జనసైనికులు పవన్‌కల్యాణ్ సభను జయప్రదంచేయాలని పిలుపునిచ్చారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకష్టాలను తీర్చేందుకే పుట్టిన పార్టీ జనసేన పార్టీ అన్నారు. గెలిసినా గెలవక పోయినా ప్రజల సమస్యలపైఅనునిత్యం పోరాడుతున్న ఏకైక నాయకుడు పవన్ కల్యాణ్‌నన్నారు. అలాంటి నాయకుని ముఖ్యమంత్రిని చేయాల్సిన అవసరై మనందిరిపైనా ఉందన్నారు. 2024లో జరిగే ఎన్నికల్లో ప్రతిఒక్కరూ జనసేన పార్టీని గెలుపించుకోవలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈకార్యక్రమంలోకార్తీక్, గణేష్, మదన్, హేమంత్, రవి, గణేష్, అయ్యప్ప, తదితరులు పాల్గొన్నారు.

## విక్రమ సింహపురి విశ్వవిద్యాలయంలో అంతర్జాతీయ గణిత దినోత్సవం



**కావలి, మార్చి 14 ప్రభాతవార్త** విక్రమ సింహపురి విశ్వవిద్యాలయం కావలి పిజి సెంటర్‌లో మంగళవారం అంతర్జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో డికెడబ్ల్యు కళాశాల గణిత విభాగపు రీడర్ డాక్టర్ కె.సువర్ణ ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. గణిత శాస్త్రంలో ప్రతిభ చాటిచెబితే ఉపాధి అవకాశాలు మెండుగా వుంటాయన్నారు. కళాశాల ప్రధానాచార్యులు, గణిత శాస్త్ర విభాగ అధిపతి ప్రొఫెసర్ సి.హెచ్.శ్రీనివాసరావు, అధ్యాపకులు డాక్టర్ డి.వెంకటేశ్వర్లు, లలితజ్యోతి, ప్రసాదరావు, డాక్టర్ వి.భరత్‌కుమార్, విద్యార్థిని, విద్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## నులిపురుగుల నివారణతో ఆరోగ్యం



చేజర్ల, మార్చి14ప్రభాతవార్త: నులిపురుగులను నివారించడం వలన ఆరోగ్యంగా ఉండవచ్చని చిత్తలూరు పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ జ్యోతి పేర్కొన్నారు . జాతీయ నులిపురుగుల నివారణాదినోత ్సవం సంద ర్భంగా మండలంలోని ప్రాధమిక, ప్రాధమికోన్నత, ఉన్నతపాఠశాలలు, గురుకుల, ప్రవేటు పాఠశాలల్లోని వి ద్యార్థులందరికీ నులిపురుగుల మాత్రలను వేసినట్లు ఆమె తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లోని చిన్నారులకు కూడా వీటిని మింగించామన్నారు. నులిపురుగులు కడుపులో ఉంటే పౌష్టికాహార లోపం, రక్తహీనత కలు గుతుందన్నారు. శారీరక, మానసిక ఎదుగుదల కూడా లోపిస్తుందన్నారు. ఇందుకోసం జాతీయస్థాయిలో ప్రతి ఏటా మార్చి 14న నులిపురుగుల మాత్రలను మింగిస్తున్నా మన్నారు. నులిపురుగులను నివారిం చేం దుకు 9మార్గాలున్నాయన్నారు. ఆహారం తినేముందు, తిన్న తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, మలమూత్రాలు విసరి ్జంచిన తర్వాత చేతులు శుభ్రంగా కడుక్కోవాలని, పండ్లు, కూరగాయాలను తినేముందు కడగాలని, కూరగాయలను వండేముందు ఒకనిముషం ఉడికించడం , కళేభరాలను దూరంగా ఉంచడం, బహిరంగ ప్రదేశాల్లో బహిర్భూమికి వెళ్ళకపోవడం లాంటి జాగ్రత్తలు పాటించడం వలన నులిపురుగులను నివారించవచ్చున్నారు. నులిపురుగుల నివారణ కోసం ఆల్‌బెండాజోల్ మా త్రలను చిన్నారులకు అరమాత్ర, పెద్దలకు ఒకమాత్ర మింగించామన్నారు. చిత్తలూరు పిహెచ్‌సిపరిధిలో 2661కి నులిపురుగుల మాత్రలను మింగించాల్సి ఉండగా మంగళవారం 2592మందికి మింగించినట్లు ఆమె తెలిపారు. 97.4శాతం చిన్నా రులకు వీటిని మింగించామని ఆమె తెలిపారు. చేజర్ల పిహెచ్‌సిలో డాక్టర్ ఎం.ప్రమీలారాజకుమారి ఆధ్వ ర్యంలోను ఈకార్యక్రమాలను నిర్వహించారు. హెచ్‌విలు సత్యవతి, సుప్రజ, ఉపాధ్యాయులు అపర్ణలత, వసంతకుమారి, ఆరోగ్య కార్యకర్త అరుణ, అంగన్‌వాడీ కార్యకర్త లీలావతి , ఆశవర్కర్ వసంత పాల్గొన్నారు.



















పగలంతా భానుడు భగభగలాడుతుంటాడు. ఎండ శరీరంపై పడితేనే తట్టుకోలేం.. ఇంక చూడడం అంటే.. ఆ సాహసం ఎవరూ చేయరు. కానీ పగలంతా ఉగ్రరూపం ప్రదర్శించి సాయం సంధ్యవేళ విశ్రమిస్తుంటే.. ఆ అందాలు చూడడానికి రెండు కళ్లు చాలవు. ఆకాశం అంతా ఎర్రటిచాయతో భానుడికి వీడ్కోలు పలుకుతున్నట్లు ఉండే సుందర దృశ్యాలను ప్రభాతవార్త క్లిక్‌మనిపించింది.

ఫోటోలు: నందా మాల్యాద్రి

## ఐసిడిఎస్ కేంద్రాలు తనిఖీ



**బిట్రగుంట, మార్చి 14 ప్రభాతవార్త** బోగోలు మండలం ముంగమూరులోని అంగన్‌వాడీ కేంద్రాల్ని కావలి అడిషినల్ సిడిపివో శారద మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంగన్‌వాడీలో వివిధ పోషక విలువలు కల్గిన ఆహారం విద్యార్థులకు అందుతున్నదా లేదా, విద్యార్థుల హాజరు, కేంద్రాల పనితీరుపై ఆరా తీశారు. కేంద్రాల నిర్వహణకు పలు ఆదేశాలు ఇచ్చారు. ఆమె వెంట సెక్టార్ సూపర్‌వైజర్ కోటేశ్వరి పాల్గొన్నారు.

## ఈ-పంట జాబితాపై గ్రామసభ



**సైదాపురం మార్చి 14 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సైదాపురంలోని రైతుభరోసా కేంద్రంలో ఈ-పంట జాబితాపై గ్రామ సర్పంచ్ ఎందోటి శారదమ్మ ఆద్వర్యంలో మండల వ్యవసాయశాఖ అధికారిణి హైమావతి మంగళవారం గ్రామ సభను నిర్వహించారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతు మండలంలో ఉన్న 19 రైతు భరోసా కేంద్రాలలో ఈ -క్రాప్ సోషల్ ఆడిట్ నిమిత్తం జాబితా ప్రచరించడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ జాబితాలో ఏమైనా తప్పులు ఉన్నట్లు అయితే రైతులు మీయొక్క వివరాలను ఆధార్ నెంబర్, పోన్ నెంబర్‌తో కాని పంట వివరాలకు సంబంధించి తప్పుల ఉంటే తెలియజేయాలని ఆమె కోరారు. ఈకార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ బొలిగర్ల శివకుమార్, వ్యవసాయసహాయకురాలు పుష్పా తదితరులు పాల్గోన్నారు.

## విద్యార్థులకు ఆల్బెండజోల్ మాత్రలు పంపిణీ



**బిట్రగుంట, మార్చి 14 ప్రభాతవార్త** బోగోలు మండలంలో మంగళవారం జాతీయ నులి పురుగుల నివారణ కార్యక్రమంలో భాగంగా 19 సంవత్సరాల లోపు అర్హులైన పిల్లలందరికి ఆల్బెండజోల్ మాత్రలను పంపిణీ చేసినట్లు మండల పిహెచ్‌సి వైద్యాధికారిణి డాక్టర్ సీమాతబాసు తెలిపారు. అందులో భాగంగా మండలంలో గుర్తించిన పది వేల 117 మంది పిల్లలకు గాను 9 వేల 300 మందికి వీటిని పంపిణీ చేసి మింగించడం జరిగిందని తెలిపారు. మిగిలిన వారికి ఈ నెల 18వ తేదిన పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని కావలి డిప్యూటీ డియంఅండ్‌హెచ్‌వో పి.బ్రిజిత పర్యవేక్షించి వైద్య సిబ్బందికి పలు సూచనలు ఇచ్చినట్లు ఆమె పేర్కొన్నారు.

## విద్యార్దులకు నులుపురుగుల మందులు పంపిణి



**సైదాపురం మార్చి 14 ప్రభాతవార్త** మండలకేంద్రమైన సైదాపురంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నులుపురుగుల దినోత్సవం సందర్బంగా విద్యార్దులకు మంగళవారం డాక్టర్లు నులుగురుపురుగుల మందు వేశారు. ఈ సందర్బంగా ఎంపిడిఒ వెంకటేశ్వర్లు మాట్లాడుతు మండలంలోని అన్ని ప్రాంతాలలో జీరో నుండి 2 సంవత్సరాల వయస్సు ఉన్న పిల్లలకు సగం ట్యాబ్‌లేట్, 2 నుండి 19 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలకు ఒక ట్యాబ్‌లేట్ వేయడం జరిగిందని తెలిపారు. మందులు వేసుకున్న తరువాత ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా వైద్యసహాయం కోసం వెంటనే వైద్యులను ఎఎన్‌ఎంలను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎఒ పురుషోత్తమ్‌శివకుమార్, మండల విద్యాశాఖాధికారి దయాకర్‌రావు, వైద్యాధికారిణి శ్రావణి, ప్రధానోపాధ్యాయురాలు పార్వతమ్మ, వైద్యసిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

## నకిలీ పురుగు మందు వాడి 40 ఎకరాల్లో పంట నష్టం




**కావలి రూరల్, మార్చి 14 ప్రభాతవార్త** నకిలీ పురుగు మందును పొలాలలో పిచికారి చేయడం వల్ల దాదాపు 40 ఎకరాలలో పంట నష్టం జరిగిందని కావలి రూరల్ మండలం గౌరవరం గ్రామానికి చెందిన రైతులు లబోదిబోమన్నారు. కావలి వ్యవసాయాధికారిణి లలితను మంగళవారం రైతులు కలిసి వినతి పత్రం అందజేసి వారి వాడిన పురుగు మందును, పాలిపోయిన వరి కంకులను, గింజలను చూపించారు. అనంతరం గౌరవరం రైతులు తిరుమలశెట్టి శ్రీనివాసులు, మేదరమెట్ల శ్రీధర్‌రెడ్డి, నిడిగింటి రమణయ్య, పూరిమిట్ట మాల్యాద్రి, తుళూరి మాలకొండయ్యలు మాట్లాడారు. గత సంవత్సరం నవంబరు నెలలో నెల్లూరు మసూరి వరి నాటడం జరిగిందని తెలిపారు. ఈ ఏడాది ఫిబ్రవరి నెలలో వరి కింద దశలో వుండగా వరి కంకులు నలుపు రంగుకు రాకుండా వుండేందుకు గౌరవరంలో వున్న శ్రీ శ్రీనివాసా ఫెర్టిలైజర్స్ యాజమాని భరత్ నుండి షింటో అనే తెగుళ్ళ మందును కొన్నామన్నారు. అది వాడిన పొలంలో అన్ని గింజలు పాలు పోసుకోకుండా వరి కంకులు తాలుగా మారిపోవడం జరిగిందన్నారు. ఈ విషయాన్ని షాపు యజమానిని అడుగగా ఆయన సరైన సమాధానం చెప్పకపోగా రైతులను ఇష్టంవచ్చినట్లు మాట్లాడారని చెప్పారు. ఆ షాపులో ఏమి కొనుగోలు చేసినా కూడా బిల్లులు ఇవ్వడం లేదన్నారు. తెల్ల కాగితాలలో రాసి ఇస్తున్నాడన్నారు. బిల్లులు లేకపోవడం వల్ల సరైన సమాధానం చెప్పడం లేదని తెలిపారు. మా జరిగిన ఈ మోసం మరేతర రైతులకు జరగకూడదని మండల వ్యవసాయాధికారిణి విచారణ జరిపి మాకు న్యాయం చేయాలని వేడుకున్నారు.

**పురుగు మందు శాంపిల్స్ ల్యాబ్‌కు పంపుతాం:** వ్యవసాయాధికారిణి పురుగు మందు శాంపిల్స్ ల్యాబ్‌కు పంపుతామని కావలి మండల వ్యవసాయాధికారిణి లలిత తెలిపారు. అంతేకాకుండా శాస్త్రవేత్తలను పిలిపించి పొలాలను కూడా పరిశీలింపజేయిస్తామని తెలిపారు. నకిలీ పురుగు మందు అని తేలితే ఆయనపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని రైతులకు ఆమె హామీ ఇచ్చారు.

## దివ్యాంగురాలి ఇంటి స్థలాన్ని కబ్జా చేసిన వారిని కఠినంగా శిక్షించాలి



**కావలి రూరల్, మార్చి 14 ప్రభాతవార్త** కావలి ముసునూరు దివ్యాంగుల కాలనీకి చెందిన రెండు కళ్ల లేని దివ్యాంగురాలు రాపూరి లక్ష్మికి సంబం ధించిన ఇంటి స్థలాన్ని కబ్జా చేసి అక్రమంగా ఇంటి నిర్మాణాన్ని చేపడు తున్న వారి కఠినంగా శిక్షించాలని జాతీయ వికలాంగుల హక్కుల వేదిక జా తీయ ప్రధాన కార్యదర్శి, ముసునూరు దివ్యాంగుల కాలనీ అధ్యక్షులు మం డవ వెంకట్రావు డిమాండ్ చేశారు. మంగళవారం దివ్యాంగురాలు తన స్థలంలో అక్రమంగా ఇంటి నిర్మాణం చేపడుతున్న వారిపై చర్యలు తీసు కోవాలని కావలి రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అనంతరం మండవ వెంకట్రావు మాట్లాడారు. ముసునూరు దివ్యాంగుల కాలనీలో సర్వే నెం.831-923లో 279వ ప్లాట్‌ను రాపూరి లక్ష్మికి కేటాయించా రన్నారు. ఈ ప్లాట్‌లో అక్రమంగా ఆక్రమించుకొని దివ్యాంగుల కాలనీలో సక లాంగులు ఇంటి నిర్మాణం చేపడుతున్నారన్నారు. ఈ విషయాన్ని ఎన్నో సార్లు రెవెన్యూ అధికారులకు, పోలీస్ అధికారులకు చెప్పినా ఇంటి నిర్మాణం ఆగలేదన్నారు. కొన్ని రోజులక్రితం ఈ విషయంపై తాను పెట్రోలు పోసుకొని ఆత్మ హత్యా యత్నం కూడా చేసుకోవడం జరిగిందన్నారు. ఆ తర్వాత కూడా దివ్యాంగుల కాలనీలో అక్రమంగా నిర్మాణాలు జరుగుతూనే వున్నాయన్నారు. వెంటనే రెవెన్యూ అధికారుల దృష్టికి తీసుకెళ్లానన్నారు. వారు స్పందించి అక్రమంగా నిర్మాణాలు చేపట్టరాదని బోర్డు కూడా ఏర్పాటు చేశారన్నారు. మంగళవారం బోర్డును కూడా తొలగించి అక్రమంగా నిర్మాణాలు చేస్తున్నారన్నారు. కనీసం దివ్యాంగురాలు అని కనికరం లేకుండా దివ్యాంగుల స్థలాలను కబ్జా చేసి అక్రమంగా నిర్మాణాలు చేపట్టడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. రెవెన్యూ, పోలీస్ వారు వెంటనే స్పందించి అక్రమంగా నిర్మాణాలు చేపడుతున్న వాటిని పరిశీలించాలన్నారు. ఆక్రమణలకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. బాధితురాలు రాపూరి లక్ష్మికి ఇద్దరు ఆడ పిల్లలు అని భర్త కూలి పనిచేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్నాడని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన స్థలం ఆమెకు ఆధారమని తెలిపారు. నా స్థలాన్ని నాకు ఇప్పించాలని దివ్యాంగురాలు రాపూరి లక్ష్మి ప్రాధేయపడ్డారు.

## విచారణ చేసి మా భూములు కాపాడండి




**నెల్లూరుటౌన్, మార్చి14ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ మండలం పరిధిలోని కోత్తూరు, అంబాపురంలోని నవాజ్‌ఖాన్ పేటలో వున్న భూములు ముస్లీం మైనారిటీలకు సంభందించినవని ముస్లీం ప్రజా సంఘాల సమాఖ్య స్పష్టం చేశారు. ఈ సమాఖ్య ఆధ్వర్యంలోశుక్రవారం నెల్లూరులోని ప్రెస్ క్లబ్‌లో మంగళవారం విలేఖర్ల సమావేశం నిర్వహించారు. నెల్లూరు రూరల్ పరిధిలోనికోత్తూరు అంబాపురంలోని నవాజ్‌ఖాన్ పేటలో వున్న భూములపై జిల్లా ఉన్నతాధికారులు విచారణ నిర్వహించి, పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసి తమ భూములను కాపాడాలని వారు కోరారు బ్రిటీషు ప్రభుత్వం1923లో చట్టం ప్రకారంఈ భూములు మాస్లిం, మైనారిటీలకు చెందినవని రికార్డు చేయడం జరిగిందన్నారు. ధ ప్రంట్ ఆఫ్ సైంట్ జిలార్డ్ 1951 లో సెప్టంబరు 1వ తేది మద్రాస్ ప్రభుత్వంలో ఈ భూములు ముస్లిం మైనారిటీల భూములు అని గెజిట్ నోటిపికేషన్ విడుదల చేసి వున్నారని, మరోసారి 1960లో అక్టోబర్ 16వ తేదిన ప్రభుత్వమూ గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసిందనివివరించారు. వంద సంవత్సరాలుగా ఈ భూములు ముస్లిం మైనారిటీల వని చరిత్ర వుందన్నారు. 2008లో ఈ భూములుమైనారిటీల సంక్షేమం కోసం ఆంధ్రప్రదేశ్ రాష్ట ప్రభుత్వం జిఒ విడుదల చేసిందని గుర్తు చేశారు. అనేక సార్లు ఈ భూములు కబ్జా చేసేందుకు దుర్మార్గులు ప్రయత్నిస్తూనే వున్నట్లు ఆరోపించారు. తాము ఈ భూములను వదిలే ప్రసక్తేలేదని ఎన్ని త్యాగాలు చేసి అయినా సరే మా భూములను స్వాధిన పరుచుకుంటామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలోమోహమద్ జియాఉల్‌హక్ రాష్ట అధ్యక్షులు, ముస్లీం ఫేడరేషన్ ఆప్ ఆంధ్రప్రదేశ్, సర్ఫరాజ్, షబ్బీర్, రెహమాన్, షపి, రఫి, ముస్లిం మైనారిటీ సోదరులు వున్నారు.

## అంబాపురం మాదిగల భూముల జోలికి వస్తే సహించేది లేదు



**నెల్లూరుటౌన్, మార్చి14 ప్రభాతవార్త** నెల్లూరు రూరల్ పరిధిలోని కోత్తూరు అంబాపురంలోని సర్వే నెం.1.1 లోని మాదిగలకు చెందిన భూముల జోలికి వస్తే ఎట్టి పరిస్థితులలోను సహించేది లేదని ఎమ్మేర్పి ఎస్, ఎంఎస్ నేతలు హెచ్చరించారు. మంగళవారంనెల్లూరులోని కోండాయపాళెం గెటు సెంటర్‌లో వున్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భవనంలో ఏర్పాటు చేసిన విలేఖర్లసమావేశంలో ఎమ్మేర్పిఎస్ వ్యవస్థాపక ఆధ్యక్షుడు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన ఈ సమావేశంలోనాయకులు మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజకవర్గంలోని కోత్తూరు అంబాపురంలో వున్న సర్వే నెం.1.1లోని11 ఎకరాల 70 సెంట్ల భూమిని 1970లో మాదిగలకు కేటాయించారని గుర్తు చేశారు. ఈ స్థలం ఎన్నో ఏళ్ళుగా మాదిగల ఆధీనంలోపే వుందని వారు పేర్కోన్నారు. ఒకరిద్దరు మైనారిటీ నేతలు ఈ భూమిని కబ్జా చేసేందుకు స్థానికంగావున్న మరికొందరిని ప్రలోభపెట్టి మాదిగలపై దాడులు చేస్తామంటూ భయాందోళనలకు గురిచేస్తున్నారన్నారు. ఇ లాంటివాటికి తాము భయపడే ప్రసక్తే లేదని ,మాదిగల భూముల జోలికి వస్తే తగిన విధంగా బుద్ది చెపుతామని హెచ్చరించారు. 1970 నుండి మాదిగల ఆధీనంలో వున్న ఈ భూమిని వారికే కేటాయించా లన్నారు. సామాజిక సిద్దాంతాల కోణంలోనడిచే పార్టీలలో వున్న కోంతమంది నేతలు కబ్జాదారులు అండగా వుండటం సరికాదన్నారు. యంఆర్‌పిఎస్ వ్యవస్థాపకఆద్యక్షుడు మందకృష్ణ మాదిగ ఎప్పూడూ అండగా వుంటారని మాదిగల భూమి పట్ల మీ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలనిలేని పక్షంలో ఎమ్మార్పిఎస్, ఎంఎస్పి ఆధ్వర్యంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలోఎం.ఎస్పీ జిల్లా ఇన్‌చార్జ్ గోల్ల పల్లి శ్రీనివాసులు మాదిగ, సీనియర్ నాయకులు మందా పెంచలయ్య మాదిగ, జిల్లా కన్వీనరన పందిటి అంబేద్కర్ మాదిగ, ఎంఎస్పీ నాయకులు గోచిపాతల వెంకటేశ్వర్లు మాదిగ, కోళ్లగట్ల రమేష్ మాదిగ, తాళ్లూరు శేషయ్య మాదిగ, ఇండ్ల మురళీ, కప్పల రాము, ఇండ్ల పెంచలయ్య, కప్పల వెంకటేశ్వర్లు, గుంటి చినరాయుడు, కోమ్ము వెంకటేశ్వర్లు, సెనగల శీనయ్య తదితరులున్నారు.

## 175 కేంద్రాల్లో నులిపురుగుల నిర్మూలన మాత్రల పంపిణీ



**రాపూరు, మార్చి14ప్రభాతవార్త** జాతియ నులిపురుగుల నిర్మూలనా కార్యక్రమాన్ని మంగళవారం రాపూరు మండలంలోని 175 కేంద్రాలలోనిర్వహించినట్లు వేపినాపి ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ సూర్యధర్మంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. మండలంలోని ప్రభుత్వ, ప్రవేటు పాఠశాలలతో పాటు, అంగన్‌వాడీ కేంద్రాలు, ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ కళాశాలలోఈ కార్యక్రమం నిర్వహించినట్లు హెల్త్ సూపర్ వైజర్ లింగమూర్తి తెలిపారు. ఇందులో బాగంగా విద్యార్దులచే నులిపురుగులనివారణకు ఆల్బండజోల్ మాత్రాలను మింగించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాపూరు ఇన్‌చార్జ్ యంపీడీఓవీర్రాజు, ఆరోగ్య కార్యకర్త ఆర్. కాంతమ్మ, వేపినాపి పిహెచ్‌సి పరిధిలోని అందరూ ఆరోగ్య సిబ్బంది, ఆశాలు పాల్గోన్నారు.

## వ్యక్తిగత స్వార్ధం కోసం చట్టాన్ని వాడుకుంటున్న సీఐ

**నెల్లూరు మార్చి 14, ప్రభాతవార్త-వైద్యం** తూర్పు రాయలసీమ పట్టభద్రుల ఎన్నికల ఓటింగ్ సమయంలో 13న జరిగిన ఎన్నికల పోలింగ్ బూత్‌లో తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి బీద.రవిచంద్ర, నెల్లూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడు అబ్దుల్‌అజీజ్‌లను దుర్భాషలాడిన నగర 6వ పట్టణ పోలీసు సర్కిల్ ఇన్స్ పెక్టర్ రాములు నాయక్, తిరిగి అబ్దుల్‌అజీజ్‌పై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులను 290, 353 నమోదు చేయడం చూస్తూంటే ఆయనకి పూర్తిస్థాయిలో అధికార పార్టీ మాత్రమే జీతం ఇస్తోందని, ప్రజలు ఇస్తున్న జీతాలు తీసుకుంటున్నట్లు లేదని దీనిని బట్టి అర్ధం చేసుకోవచ్చని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి పఠాన్.సాబిర్‌ఖాన్ తీవ్రస్థాయిలో ఆరోపించారు. మంగళవారం నగరంలోని తెలుగుదేశం పార్టీ జిల్లా కేంద్ర కార్యాలయంలో సాబిర్‌ఖాన్ విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బూత్‌ల విభజన గందరగోళ పరిస్థితులు ఎర్పడడంతో బీద.రవిచంద్ర, అబ్దుల్‌అజీజ్‌లు పరిశీలిస్తున్న సమయంలో సీఐ నాయక్ రావడంతోనే అనవసరంగా మరిన్ని గందరగోళ పరిస్థితులు సృష్టించేందుకు ప్రయత్నించారన్నారు. ప్రతిపక్షపార్టీలో ఉన్నతమైన పదవిలో ఉన్నారని కూడా చూడకుండా బీద.రవిచంద్ర, అబ్దుల్ అజీజ్‌లను రావాయ్, పోవాయ్ అంటూ ఏకవచనంతో సంభోదిస్తూ అమర్యాదగా సీఐ మాట్లాడాడన్నారు. ప్రజలను రక్షించాల్సిన కొంతమంది సీఐ నాయక్ లాంటి పోలీసులు చట్టాన్ని తన వ్యక్తిగత స్వార్ధం కోసం వాడుకుంటున్నారని, రాములునాయక్ సీఐగా కొనసాగే అర్హత లేదని, మాజీమంత్రి అనిల్‌కి పిఏగానో, ఆయనకి అనుచరుడుగానే కొనసాగాలని హితవు పలికారు. ఇకనైనా సీఐ వ్యవహారశైలి మార్చుకోకపోతే ఆయనపై ప్రైవేటు కేసు నమోదు చేసి న్యాయస్థానంలో పోరాటం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో నాయకులు మేకల.నరేంద్రరెడ్డి, కనపర్తి.గంగాధర్, దత్తాత్రేయ, దారా.మల్లి, అస్లాం, ఎంసీ.సుబ్రమణ్యం, నాగరాజు, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ విజేతలకు బహుమతి ప్రధానం



**ఉదయగిరి మార్చి 14 ప్రభాతవార్త** ఉదయగిరిలోని చెంచలబాబు యాదవ్ అతిధి గృహంలో ఎన్‌టిఆర్ క్రికెట్ టోర్నమెంట్ బహుమతి ప్రధానం జరిగింది. స్థానికంగా జరిగిన క్రికెట్ పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరచి విజేతలుగా నిలిచిన టీంకు ప్రథమ బహుమతి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావు 50 వేల 116లు, సెకండ్ ప్రైజ్ చెంచలబాబుయాదవ్ 25116, మూడోవ బహుమతి కంచర్ల శ్రీకాంత్ 15 వేల 116లు ఇవ్వడం జరిగింది. మ్యాన్‌ఆప్‌దిమా య్చ్ సయ్యద్ జాపర్ మొహుద్దీన్ బహుకరించా రు .ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ బయ్యన్న, బొజ్జా నరసింహులు, వెంకటస్వామి, మాభాషా, సందాని ,కాంతారావు, శివకృష్ణా, తదితరులు పాల్గోన్నారు.

## నులిపురుగులను నిర్మూలిద్దాం - పిల్లల శారీరక ఎదుగుదలకు సహకరిద్దాం



**వింజమూరు, మార్చి14ప్రభాతవార్త:** విద్యార్థుల్లో ఆరోగ్య ఎదుగుదలను ఆటంకపరచే నులిపురుగులను నిర్మూలిద్దామని, విద్యార్థుల శారీరక ఎదుగుదలకు సహకరిద్దామని ఎంపిడిఒ ప్రసన్నకుమారి పేర్కొన్నారు. మంగళవారం పంచాయతీ పరిధిలోని బిసికాలనీ పాఠశాలలో ఆల్‌బెండాజోల్ మాత్రలను వైద్య, ఆరోగ్య సిబ్బంది ఆధ్వర్యంలో మింగించారు. ఈకార్యక్రమాన్ని ఎంపిడిఒ పర్యవేక్షించి పిల్లలకు మాత్రలను మింగించారు. ఈసందర్భంగా ఎంపిడిఒ మాట్లాడుతూ చిన్నారుల ఆరోగ్య పరిరక్షణకు ఆహార అలవాట్లు కారణంగా పిల్లల్లో నులిపురుగుల సమస్య అధికంగా ఉంటూ పిల్లలు రక్తహీనతకు లోనై ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. పౌష్టికాహార లోపం, బలహీనత, కడుపునొప్పి , వాంతులు , అతిసార వంటి సమస్యలు వస్తుండడంతో పిల్లల్లో శారీరక, మానసిక ఎదుగుదల మందకొడిగా సాగుతుందన్నారు. ఈకార్యక్రమంలో సచివాలయ సెక్రటరీ రమాదేవి, వెల్ఫేర్ అసిస్టెంట్ ఓంకారం నారాయణ, ఆశావాలంటీర్ మంజుల, అంగన్‌వాడీ కార్యకర్త సుజాత తదితరులు పాల్గొన్నారు.

## ఆల్‌బెండాజోల్‌మాత్రలు పంపిణీ



**వింజమూరు, మార్చి14ప్రభాతవార్త:** చిన్నారుల్లో నులిపురుగుల నివారణకు గాను వారి ఎదుగుదలకు సహకరించే లక్ష్యాల్లో భాగంగా మంగళవారం జాతీ య నులిపురుగుల నివారణ ది నోత్సవానిన పురస్కరించుకొని మండ లంలోని అన్ని గ్రామాల్లో ఆశకా ర్య కర్తలు ఆల్‌బెండాజోల్ మాత్రలను వా రికి సూచించిన అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో పంపిణీ చేసినట్లు అంగ న్‌వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూ నియన్ నాయకురాలు పల్లాపు అరుణ తెలిపారు.

నులిపురుగులు పిల్లల పేగుల్లో చేరి రక్తహీనతను, పౌష్టి కాహార లోపాన్ని, పలువ్యాధులను కలిగిస్తాయన్నారు. వైద్యుల సూచనల మేరకు ఆల్‌బెండాజోల్ మాత్రలను మింగించామన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌శాడీ కార్యకర్త తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి ఇంటర్ పరిక్షలు ప్రారంభం

**వింజమూరు, మార్చి14ప్రభాతవార్త:** ఇంటర్మీడియట్ పబ్లిక్ పరిక్షలు బుధవారం ప్రారంభమవుతాయి. వింజమూరులో వై ఆర్ జూనియర్ కళాశాల, శ్రీవివేకానంద జూనియర్ కళాశాల, శ్రీ నేతాజీ వికాస్ జూనియర్ కళాశాల కేంద్రాలుగా పరిక్షలు ప్రారంభమవుతాయి.

వైఆర్‌జూనియర్ కళాశాలలో 276మంది, నేతా జీవికాస్ నందు 312మంది , వివేకానంద జూనియర్ కళాశాలలో 265మంది విద్యార్థులు పరిక్షకు హాజ రుకానున్నట్లు ఆయా కేంద్రాల చీఫ్ అధికారులు కె.సి.కృష్ణయ్య, పద్మనాభరావ్, పాపమ్మలు తెలిపారు. పరి క్షలకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేశామన్నారు.

## కామాక్షితాయికి వెండి చెంబు,వెండి ఉద్ధరణి బహుకరణ



**బుచ్చి మార్చి 14ప్రభాతవార్త** పవిత్రపుణ్యక్షేత్రమైన జొన్నవాడలోని శ్రీమల్లికార్జునస్వామి కామాక్షితాయి కి విశాఖపట్టణంకి చెందిన మద్దెల వెంకట లక్ష్మీ ప్రసాద్ వెంకట వీర రాఘవమ్మ దంపతులు, కుటుంబసభ్యులు మంగళవారం శ్రీవార్ల కైంకర్యం నిమిత్తం సుమారు 302 గ్రాముల 670 మిల్లీ గ్రాముల విలువైన వెండి చెంబు, వెండి మూత,వెండి ఉద్దరణి సమర్పించారు.ఈ సందర్బంగా చైర్మన్ పుట్టా లక్ష్మీ సుబ్రమణ్యం నా యుడు దంపతులు దేవస్దాన సహాయ కమీషనర్ కార్యనిర్వహణాధికారి జొల్లు వెంకటసుబ్బయ్య, దాతలకు ప్రత్యేక దర్శనం కల్పించి ప్రత్యేక పూజలు చేయించారు. అనంతరం దాతలను శేషవస్త్రంతో సత్కరిం చారు.ప్రసాదాలు అందజేశారు.

## కోటి రూపాయల వ్యయంతో క్రీడా ప్రాంగణం



**అనంతసాగరం,మార్చి14ప్రభాతవార్త:** మండల కేంద్రమైన అనంతసాగరంలో కోటి రూపాయల వ్యయంతో క్రీడాకారులకు ఎంతో సౌలభ్యంగా ఉండేలా రాష్ట్ర క్రీడాభివృద్ధి శాఖ మినీ స్టేడియంను మంజూరు చేశారు. ఈమేరకు మంగళవారం జిల్లా చీఫ్ ఆర్కి యతిరాజు, క్రీడాభివృద్ధి శాఖ సిఇఒ పుల్లయ్యలతో కలిసి అనంతసాగరం జడ్పీటిసి సభ్యుడు రాపూరు వెంకటసుబ్బారెడ్డి రాష్ట్ర క్రీడాభివృద్ధి శాఖ డైరెక్టర్ కాలువ నర్శిం హులు స్థలాన్ని పరిశీలించారు. ఈసందర్భంగా జిల్లా చీఫ్ ఆర్కె యతిరాజ్ మాట్లాడుతూ అనంతసాగరంకు కోటిరూపాయలతో మినీ స్టేడియం మంజూరైందని ఇందుకు సంబంధించిన స్థలాన్ని పరిశీలిస్తున్నా మన్నారు. ఇందుకు సంబంధించి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపామన్నారు. జడ్పీటిసి సభ్యులు వెంకట సు బ్బారెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్జగన్మోహన్‌రెడ్డి గ్రామీణ క్రీడాకారులకు మరింత ప్రోత్సా హం అం దించేందుకు కృషి చేస్తున్నారన్నారు. అనంతసాగరంలో క్రీడాకారులకు ఉపయుక్తంగా మినీ స్టేడియం ఏర్పా టు చేసేందుకు కృషి చేస్తున్న ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి కి, రాష్ట్ర క్రీడా భివృద్ధి శాఖ చైర్మెన్ సిద్ధార్ట్‌రెడ్డిలకు మండల ప్రజానీకం తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామ న్నారు. మండల సచివాలయ కన్వీనర్ అక్కలరెడ్డి అంకిరెడ్డి, వైసిపి నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

## పొలం వివాద దాడి కేసులో నిందితుడు అరెస్ట్

**జలదంకి,మార్చి14,ప్రభాతవార్త:**జలదంకి మండలం చోడవరంలో పొలంవివాదనేపద్యంలో ముగ్గరిపై కత్తితో దాడిచేసి గయాపరచిన సంఘటనలో నిందితుడైన అదేగ్రామానికి చెందిన దారుకుమల్లి రమేష్‌ను అరెస్టుచేసి కోర్టుకు హాజరుపరచినట్టు కలిగిరి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సాంబశివారావు తెలిపారు.మంగళవారం ఆయనస్తానిక పోలీస్ స్టేషన్‌లో ఎస్.ఐ వీరేంద్రబాబుతో కలసి విలేఖర్లసమావేశం ఏర్పాటుచేసి అందుకు సంబందించిన వివరాలను వెల్లడించాడు.ముద్దాయి రమేష్‌సురే శ్రీనివాసులరెడ్డిలకు గ్రామంలో 55సెంట్ల భూవివాదముంది.ఆవిషయమై గ్రామస్తులు సర్దిచెప్పినా పరిష్కారంకాక ప్రస్తుతం న్యాయస్తాన పరిధిలోవుంది అయితే గత ఆదివారం శ్రీనివాసులరెడ్డి కుటుంబం ఆపొలంలో పశువులను మేపుకుతోలారు.ఆదిగమనించిన నిందితుడు రమేష్‌రెడ్డి సోమవారం ట్రాక్టర్‌తో రోటావేటర్‌తో దుక్కిచేస్తున్నాడు.గమనించిన శ్రీనివాసులరెడ్డి భార్య లక్ష్మీ,కుమారుడు నితీష్‌రెడ్డిలు పొలంలోకి వెళ్ళి ప్రశ్నించారు.దీంతో రమేష్‌రెడ్డి వారితో గొడవకుదిగి గొరస కత్తి,కర్రతో విచక్షణారహితంగ దాడిచేసి తీవ్రంగ గాయపరచాడు. అనంతరంవారిని చికిత్స నిమిత్తం కావలి ఏరియావైద్యశాలకు తరలించారు.వారిచ్చిన స్టేట్‌మెంట్ ఆదారంగా కేసునమోదుచేసి దర్యాప్తుచేయగ కేసు రుజువైనట్లు ఆయన వెల్లడించాడు.అదేరోజు సాయంత్రం జలదంకిలోని గట్టుపల్లి సెంటర్‌లో నిందితుడ్ని అరెస్టుచేసి దాడికి ఉపయోగించిన కత్తినికూడా స్వాదీనం చేసుకున్నట్లు ఆయన వివరించాడు. ఉన్నతవిద్య నభ్యసించి మంచిస్తితిలో వుండికూడా క్షణికావేశంలో విచ క్షణకోల్పోయి రమేష్‌రెడ్డి తన జీవితాన్ని నాశనంచేసుకునే క్రైమ్‌కుపాల్పడడం దురదృష్టకరమైన సంఘటనగా సి.ఐ అభివర్ణించాడు.కావున పల్లెల్లో అందరూ చట్టాలనుగూర్చి సమగ్ర అవగాహన కలిగివుండడంతోపాటు ఏదైనా వివాదం పొడచూపిన సందర్భంలో పరిష్కారమార్గాలు అన్వేసించాలేకాని ఇలా ఆవేశాలకుపోయి జీవితాలను పాడుచేసుకునే చర్యలకు దిగవద్దని ఆయన ఈసందర్బంగ హితవుపలికారు,

## జాతీయస్థాయి త్రోబాల్ పోటీలకు ఎంపికైన వసంతకుమార్‌రెడ్డి



**ఉదయగిరి మార్చి 14ప్రభాతవార్త** ఉదయగిరి మండలం గండిపాళెం గ్రామంలోని గురుకుల పాఠశాలలో 7 వ తరగతి చదువుతున్న విద్యార్దిపాలవసంతకుమార్‌రెడ్డి త్రోబాల్‌పోటీలలో ప్రతిభకనబరచాడు. జిల్లా స్దాయిలో త్రోబాల్ పోటీలలో నంద్యాల జిల్లా ఆర్లగడ్డలో జరిగిన పోటీలలో వసంతకుమార్‌రెడ్డి ప్రతిభ కనబరచి రాష్ట్రస్దాయికి ఎంపికైయ్యాడు.ఈ సందర్బంగా గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ మురళీకృష్ణా, క్రీడా ఉపాధ్యాయుడు వాసు మాట్లాడుతు తమ స్కూల్ నుండి జిల్లా స్దాయి నుండి రాష్ట్రస్దాయికి క్రీడలలో ప్రతిభ కనబరచిన వంసతకుమార్‌రెడ్డి జాతీయస్దాయిక ఎంపిక కావడం హర్షనీయమని అన్నారు.ఈనెల 28 నుండి 30 వ తేది వరకు చత్తీస్‌గడ్ రాష్ట్రంలోని డిల్లాయిలో జాతీయస్దాయి పోటీలు ఉంటాయని రాష్ట్ర త్రోబాల్ అసోషియేషన్ సెక్రటరీ స్రవంతి తెలిపారు. స్కూల్ విద్యార్దితోపాటు ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు.

## మంత్రులకు ధన్యవాదాలు తెలిపిన గొల్లపల్లి



**కోవూరు మార్చి 14ప్రభాత వార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పశుగణాభివృదిద సంస్థ చై ర్మన్ పదవి రావడానికి సహకరించిన రాష్ట్ర ప్రభుత్వ సల హాదారులు సజ్జల రామకృ ష్ణారెడ్డిని,రాష్ట్ర పశు సంవ ర్ధక, పాడి పరిశ్రమా భివృద్ధి, మత్స్యశాఖ మంత్రి డాక్టర్ సి దిరి అప్పలరాజు,రాష్ట్ర వి ద్యాశాఖామంత్రిబొత్స సత్స నారా యణను కోవూరు శాస నసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్నకుమార్‌రెడ్డితో కలిసి ఆం ధ్రప్రదేశ్ రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ గొల్లపల్లి విజయకుమార్ ధన్య వాదాలు తెలిపారు .మంత్రులందరిని విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో కలిశారు.

## నేడు తాగునీటి సరఫరాకు అంతరాయం

**కావలి, మార్చి 14 ప్రభాతవార్త** కావలి పట్టణానికి నీటి సరఫరా చేస్తున్న జిఆర్‌పి పైపులైన్ ఉదయగిరి ఫ్లైవోవర్ క్రింద మరమ్మతులకు గురికావడంతో బుధవారం పట్టణంలో నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని ప్రజలు గమనించాలని కావలి మున్సిపాల్టీ ఇన్‌చార్జ్ శ్రీనివాసులు తెలిపారు. యుద్దప్రాతిపదికన మరమ్మతులు చేసిన అనంతరం యధావిధిగా నీటి సరఫరా కొనసాగించడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# తడిచెత్త,పొడిచెత్తపై ముమ్మరంగా అవగాహన



**బుచ్చి మార్చి 14 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగర పంచాయితీ పరిధిలోని వార్డులలో తడిచెత్త, పొడిచెత్త పై ముమ్మరంగా అవగాహన కార్యక్రమాన్నికి మంగళవారమున్సిపల్ కమీషనర్ చంద్రశేఖర్‌రెడ్డి నిర్వ హిం చారు..ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతు సచివాలయ సిబ్బంది, వాలింటర్లు, పాల్గొని స్వచ్ఛభారత్‌పై అవగాహన కార్య క్రమాన్నినిర్వహించినట్లు ఆయన తెలిపారు.ప్రతి ఒక్క ఇంట్లో తడిచెత్త,పొడిచెత్త వేరు చేసి ప్రభుత్వం వారు పంపిణి చేసిన త్రికలర్స్ డసు ్టబిన్‌లో వేసి మున్సిపల్ వాహనాలకు ఇవ్వాలని ఆయన కోరారు.అలాగే ఇంటిపన్నులు,కుళాయి పన్నులు సకాలంలో చెల్లించాలని అన్నారు. ప్రతి ఒక్కర్ ప్లాస్టిక్ కా ్యరిబ్యాగ్‌ను నిషేదించాలని ఆయన సూచిం చారు.మార్కెట్‌కి వెళ్లే సమయంలో తప్పకుండా ఇంటి వద్ద నుండి గుడ్డ సంచులు తీసుకొని వెళ్లాలని కోరారు.అలాగే బహిరంగ ప్రదేశాలలో మలవిసర్జన చేయరాదని తద్వారా అనారోగ్యాలు వ్యాప్తి చెందుతాయని ఆయన చెప్పారు. ఆయన వెంట సచి వాలయ

## విదేశీ మారకం,ప్రత్యక్ష పెట్టుబడులపై ప్రశ్నించిన ఎంపీ



**నెల్లూరు(హరనాథపురం),మార్చి14,ప్రభాతవార్త** విదేశీ మారకం,ప్రత్యే క్ష పెట్టు బడి,లాజిస్టిక్స్ మౌలిక సదుపాయాలు,ఉపాధి కల్పన తదితర అంశాలు పెం పొందించుకునే ట్రాన్స్‌షిప్‌మెంట్ సౌకర్యాల అబి ్వృద్ధిపై ప్రభుత్వ ప్రతి పాదనల వివరాలు తెలియజేయాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ప్రశ్నో త్తరాల సమయంలో కేంద్రాన్ని కోరారు .ప్రభుత్వ యాక్ట్ ఈస్ట్ పాలసీని అను సరించి ఆంధ్రప్రదేశ్ తూర్పు తీర ప్రాంతంలో ట్రాన్స్ షిప్‌మెంట్ హబ్ అబి ్వృద్ధి వివరాలపై ప్రభు త్వాన్ని ప్రశ్నించారు.స్పందించిన కేంద్రమంత్రి సర్బా నంద సోనోవాల్ కొచ్చిన్‌లోని ఇంటర్నేషనల్ కంటైనర్ ట్రాన్స్‌షిమెంట్ టెర్మి నల్(ఐసిటిటి)గలాథియా గ్రేట్ నికోబార్ దీవులలో అభివృద్ధి చేస్తున్నామని లిఖిత పూర్వకంగా సమాధానం ఇచ్చారు. అదే విధంగా ఆంధ్రప్రదేశ్ తూర్ప తీరంలో ట్రాన్స్‌షిప్‌మెంట ్ హబ్ అభివృద్ధికి ప్రతిపాదన లేదని తెలిపారు.

# పంటకోత ప్రయోగం



**ముత్తుకూరు,మార్చి14,ప్రభాతవార్త** ముత్తుకూరు మండలం కృష్ణపట్నం రైతుభరోసా కేంద్రం పరిధిలో పంట కోత ప్రయోగాన్ని నిర్వహించారు.కృష్ణపట్నం గ్రామంకి చెందిన దార మల్లికార్జున పొలంలో మంగళవారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది .అందులో భాగంగా పొలంలో 25స్వేర్ మీటర్ కొలతలను తీసుకుని ధాన్యాన్ని లెకించగా 21.900గ్రా రావడం జరిగింది.దీనిని ఆధారంగా చేసుకుంటే 1ఎకరంలో 4పుట్లు లేక్కన ధాన్యం పండటం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐసి ఆఫ్ ఇండియా రిజినల్ మేనేజర్ శివశంకర్ మూర్తి,ఆడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ బలరాం,ఎఐసి జిల్లా కోఆర్డినేటర్ పి.వెంకటేశ్వ ర్లు, గ్రామ వ్యవసాయ సహాయకులు శ్రీనివాసులు పాల్గొన్నారు.

# ఇంటికి కన్నం వేసే నేరస్థులు అరెస్ట్



**నెల్లూరుక్రైమ్,మార్చి14,ప్రభాతవార్త** నగరంలోని దర్గామిట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో రాత్రిపూట ఇంటి దొంగతనాలు చేసే నేరస్తుడిని అరెస్టు చేసి విలేకర్ల సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా నగర డిఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా ఎస్పీ విజయరావు ఆధ్వర్యంలో అడిషనల్ ఎస్పీ హేమవతి నేతృత్వంలో రాత్రిపూట ఇంటి దొంగతనాలు చేసే కావలి మండలంబుడంగుంట కాలనీకి చెందిన నున్న లక్ష్మీ నారా యణ(40) అనే పాత నేరస్తుని మంగళవారం అరెస్టు చేసినట్లు ఈక్రమంలో అతని వద్ద ఉన్నటువంటి 3లక్ష ల రూపాయల విలువైన చోరీ సొత్తును కూడా స్వాదీనం చేసుకున్నామని తెలి పారు.

నేరస్థుడు పలు కేసుల్లో ముద్దాయిగా ఉన్నట్లుగా తెలిపారు.ముద్దాయిని అరెస్టు చేసే క్రమంలో ప్రతిభ చూపించిన దర్గామిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ సీతారామయ్య,సబ్ఇన్స్పెక్టర్ మరియు సిబ్బందిని డిఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

# సామాజిక ఆరోగ్య కేంద్రానికి మహర్దశ








**కోవూరు, మార్చి 14 ప్రభాతవార్త :** కోవూరులోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మరింతగా అభివృద్ధి చేసేందుకు కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు. ఈ మేరకు ఇటీవల ఆసుపత్రిని ఆకస్మికంగా పరిశీలించిన సందర్భంగా పలు సమస్యలు ఆయన దృష్టికి వచ్చాయి. ఈ సందర్భంగా ఆయన ఆసుపత్రి సూపరింటెండెంట్ , వైద్యులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఆసుపత్రిలోని స్త్రీల వార్డులు వేసవిలో గర్భిణీ స్త్రీలు ప్రసవించిన తర్వాత తీవ్రమైన ఉక్కపోతకు గురవుతున్నట్లు సమీక్షలో వెల్లడైంది. ఈ నేపథ్యంలో తమ తండ్రి నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి చారిటబుల్ ట్రస్టు ద్వారా ఆ వార్డులో వెంటనే 3 ఏసీలు ఏరానపటు చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే వెల్లడించారు. అదేవిధంగా మరో 50 లక్షల రూపాయల వ్యయంతో ఆసుపత్రిలో వివిధ అభివృద్ధి పనులను చేపట్టేందుకు ప్రణాళికలు కూడా తయారు చేసి ప్రభుత్వానికి పంపడం జరిగింది. ప్రస్తుతం కోవూరులోని ఈ సామాజిక ఆరోగ్య కేంద్రం రాష్ట్రస్థాయిలో 5వ స్తానంలోనూ, జిల్లా స్థాయిలో ప్రథమ స్థానంలో ఉంది, దీంతో ఈ సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని మరింత అభివృద్ధిగా చేస్తే రోగులకు మెరుగైన సౌకర్యాలు కూడా అందుతాయని ఈ సందర్భంగా ఎమ్మెల్యే పేర్కొన్నారు. సామాజిక ఆరోగ్య కేంద్రం అభివృద్ధికి కోవూరు ఎమ్మెల్యే ప్రసన్నకుమార్‌రెడ్డి ప్రత్యేకంగా దృష్టి సారించడం పట్ల ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజేత ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. మంచి మనస్సుతో తమ తండ్రి ట్రస్టు ద్వారా ఏసీల ఏర్పాటుకు ఆయన చర్యలు తీసుకోవడం ఆయన మంచితనానికి నిదర్శనమన్నారు.

# విద్యార్థులు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా వుండాలి



**కావలి రూరల్, మార్చి 14 ప్రభాతవార్త** పరీక్షలు సమయం కావడంతో విద్యార్థులు ఆరోగ్యం పట్ల అప్రమత్తంగా వుండాలని కావలి డివిజన్ అభివృద్ధి అధికారిణి కనకదుర్గాభవానీ తెలిపారు. కావలి రూరల్ మండలం సర్వాయపాళెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రపంచ నులి పురుగుల దినోత్సవాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కనకదుర్గాభవానీ ముఖ్యఅతిధిగా పాల్గొని విద్యార్థులకు నులి పురుగుల మందును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. మనం తినే ఆహారంలో ఏదైనా కలుషిత పదార్థాలు, కాలుష్యం వల్ల నులి పురుగులు ఏర్పడతాయన్నారు. వాటి వల్ల ఆరోగ్యం దెబ్బతినే అవకాశం వున్నందున నులి పురుగుల మాత్రలు వాడాలన్నారు. 5 సంవత్సరాల లోపు బాలబాలికలు అయితే 200 గ్రాములు, 5 నుండి 20 సంవత్సరాల లోపు వరకు 400 గ్రాములు మాత్రలు వాడాలని తెలిపారు. ఈ మాత్రలు భోజనం చేసిన అరగంట తర్వాత ఈ మాత్రలు వేసుకోవాలని కోరారు. 10వ తరగతి పరీక్షలు రాసే విద్యార్థులకు ఏ విధంగా ఉత్తీర్ణులు కావాలో అవగాహన కల్పించారు. అనంతరం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడివో అమ్మిశెట్టి వెంకట సుబ్బారావు, మండల విద్యాశాఖాధికారి శ్రీధర్, ప్రధానోపాధ్యాయులు పి.వి.రమణ, సర్వాయపాళెం వైద్యాధికారి హరికృష్ణ, ఎఎన్‌యంలు, ఆశావర్కర్లు, పంచాయతీ కార్యదర్శి సుధాకర్ పాల్గొన్నారు.